

సమాచార హక్కు చట్టంపై అవగాహన

ప్రజాశక్తి - అయినవిల్లి

సమాచార హక్కు చట్టం పై అవగాహనా కార్యక్రమం అయినవిల్లి మండలం లోని మండల పరిషత్ కార్యాలయం వద్ద మండల వ్యవసాయ అధికారి వై.శోభ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ పారదర్శిక పాలన అందించడంతో పాటు ప్రజలకు జవాబు జవాబు దరితనం కల్గి ఉండటమే దీని యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. ప్రతి రైతు ఈ సమాచార హక్కు చట్టం గూర్చి పూర్తి అవగాహనా తెచ్చుకుని అందరు ఈ చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అధికసంఖ్యలో రైతులు మరియు గ్రామ ఉద్యాన మరియు వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎఒ వై.శోభ

కొబ్బరి బోర్డు ఏర్పాటుకు కసరత్తు

- రైతులకు తీపి కబురు
- ప్రభుత్వం చొరవతో ముందడుగు
- కేశనపల్లిలో 25 ఎకరాల్లో బోర్డు ఏర్పాటు
- కేంద్రం నుంచి రూ.15 కోట్ల నిధులపై హామీ

ప్రజాశక్తి రాజోలు

పూర్వపు ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల వ్యాప్తంగా 1.78 లక్షల ఎకరాల విస్తీర్ణంలో ఉన్న కొబ్బరి సాగయ్యేది. నాటి నుంచి కోనసీమ వాసుల ఆర్థిక స్థితుగతులను మెరుగుపరిచేందుకు ఈ కొబ్బరి చెట్లు కల్పతరువులయ్యాయి. కానీ మారుతున్న కాలనుగుణంగా ఈ పంటలో కూడా తెగుళ్ళ, స్థిరంగా ఉండని గిట్టుబాటు ధర, కార్మికుల సమస్యలు వెంటాడుతున్నాయి. వాటిని అధిగమించి లాభసాటి కావాలంటే కొబ్బరి ఉప ఉత్పత్తులపై కూడా దృష్టి సారించాల్సిన ఉద్దేశంతో ప్రభుత్వం ప్రయత్నాలు ప్రారంభించింది. కొబ్బరి బోర్డు ఏర్పాట్లకు కూడా చర్యలు ప్రారంభం అయ్యాయి.

రైతులకు లాభసాటి ధర వస్తుందని..

ఒకవైపు పరిశ్రమల లోటు తీర్చడం..మరోవైపు స్థానికంగా పండే పంటలను ఉప ఉత్పత్తులుగా తయారు చేస్తే రైతుకు లాభసాటి ధర వస్తుందనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు రైతుల్లో కొత్త ఆశలు రేకెత్తిస్తున్నాయి. ఉమ్మడి ఉభయ గోదావరిజిల్లాల్లో వరి తరువాత అతి పెద్ద సాగు కొబ్బరి. దశాబ్దాల కాలం నుంచి సాగవుతున్నా. వీటి విలువ ఆధారిత పరిశ్రమలు స్థానికంగా లేకపోవడంతో కొబ్బరి మార్కెట్ తరచు ఒడుదొడుకులకు లోనవుతోంది. రాష్ట్రంలో సుమారు మూడులక్షల ఎకరాల్లో కొబ్బరి సాగవుతుండగా.. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లోనే 1.78 లక్షల ఎకరాల్లో సాగులో ఉంది. దీన్లో ఒక్క అంబేద్కర్ కోనసీమ జిల్లాలోనే సుమారు 1.10 లక్షల ఎకరాల్లో కొబ్బరి సాగవుతోంది. గోదావరి జిల్లాలోనే ఏడాదికి రూ.124.72 కోట్ల కాయల దిగుబడి వస్తున్నట్లు అంచనా. ఇంత పెద్ద దిగుబడి వస్తున్నా తరచు కొబ్బరి సంక్షోభంలో కూరుకుపోవడాన్ని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం.. ఈ పరిస్థితిని చక్కదిద్దేందుకు రాజోలు నియోజకవర్గం మలికిపురం మండలం కేశనపల్లిలో కొబ్బరి బోర్డు కార్యలయం ఏర్పాటు చేయాలని సిఎం చంద్రబాబు నిర్ణయం తీసుకోవడంతో 25 ఎకరాల భూమిని కొనుగోలు చేసేందుకు రాజోలు ఎంఎల్ఎ దేవ వరప్రసద్ తో కలిసి జిల్లా యంత్రాంగం కసరత్తు చేస్తోంది. కేశనపల్లి లో కొబ్బరి బోర్డు ఏర్పాటు చేస్తే మేలు చేకూరుతుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



కొబ్బరి బోర్డు ఏర్పాటుకు వచ్చిన అనుమతులు

రాజోలు ఎంఎల్ఎ దేవ వరప్రసాద్ చొరవతో కొబ్బరి బోర్డు ఏర్పాటుకు అనుమతులు వచ్చాయి..రాష్ట్రంలోనే అత్యధిక మొత్తంలో కొబ్బరి పంట అంబేద్కర్ కోనసీమ జిల్లాలో సాగవుతోంది. జిల్లా వ్యాప్తంగా సుమారు 54,539 హెక్టర్లలో ఈ పంట విస్తీర్ణం ఉండగా ఇందులో రూ.107.82 కొట్ల టన్నుల కొబ్బరి దిగుబడి వస్తుంది. 70 వేల మంది కొబ్బరి రైతులు, రెండు లక్షల మంది కొబ్బరి కార్మికులు కొబ్బరి సాగుపై ఆధారపడి ఉన్నారు.

సమస్యలు ఇలా

బోర్డు లేకపోవడం వల్ల రైతులు సమస్యలు ఎదుర్కొంటున్నారు. ప్రధానంగా మార్కెటింగ్ ఇబ్బందిగా మారింది.మార్కెటింగ్ సదుపాయాలు అందుబాటులో లేక జిల్లాలో రైతులు విజయవాడ , హైదరాబాద్ దిగుబడి తీసుకెళ్లాల్సి వస్తోంది. కొబ్బరి అనుబంధ పరిశ్రమలూ లేవు. ప్రభుత్వం నుంచి రాయితీలు అందడం లేదు.

ప్రయోజనం ఇలా..!

దేశవ్యాప్తంగా కొబ్బరి రైతుల అవసరార్థం కొబ్బరి బోర్డు పనిచేస్తుంది. పంట అభివృద్ధి, పథకాల అమలు లక్ష్యంగా 1981, జనవరి 12న కొబ్బరి అభివృద్ధి మండలి ఏర్పాటు చేశారు. భారత వ్యవసాయ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఇది పనిచేస్తుంది. కేరళలోని కొచ్చిలో సిడిబి ప్రధాన కార్యాలయం ఉండగా బెంగళూరు, చెన్నై, గువహటి,పట్నాలో ప్రాంతీయ కార్యాలయాలు ఉన్నాయి. వీటికి అనుబంధంగా విజయవాడ (ఎపి), థానే (మహారాష్ట్ర), పిట్టపల్లి (ఒడిశా), పోర్ట్ బ్లెయిర్ (అండమాన్-నికోబార్ దీవులు), కోల్కత్తా (పశ్చిమ బెంగాల్) నగరాల్లో బోర్డు శాఖలు ఉన్నాయి. బోర్డు ఉంటే మార్కెటింగ్, పరిశ్రమల ఏర్పాటు సులభమవుతుంది. పాత తోటల తొలగింపు, పునరుద్ధరణ, సాంకేతిక సంస్థ, బీమా పథకాల అమలు, సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులకు అందజేసేందుకు ఉపకరిస్తుంది.

ఇది బోర్డు యొక్క విధానం?

భారీ ఎత్తున ఒక తరహా పంటలు పండే ప్రాంతాల్లో ఆయా పంటలను నిల్వ చేసుకునేందుకు, వివిధ రూపాల్లో ప్రాసెస్ చేసుకునేందుకు కేంద్రం బోర్డులు ఏర్పాటు చేస్తుంది. దీనిలో ఐఎఎస్ అధికారి నేతృత్వంలో ఐదుగురు వ్యవసాయ శాఖ అధికారులు ఉండి.. రైతులకు సూచనలు, సలహాలు ఇస్తూ. పంటలు నష్టపోకుండా..మరిన్ని లాభాలు తెచ్చుకునేలా చేస్తారు. కోనసీమలో కొబ్బరి బోర్డు ఏర్పాటు చేయగలిగితే కాయ విలువను రూ.50 వరకు పెంచొచ్చు. డొక్క నుంచి పెంకు వరకు ప్రతిదానిని వినియోగించుకోవడం ద్వారా ప్రపంచంలో అత్యధికంగా డిమాండ్ ఉన్న ఎనిమిది రకాలను ఇక్కడ ఉత్పత్తి చేసే అవకాశం ఉంది.

వందకుపైగా ఉప ఉత్పత్తులు

కొబ్బరి నుంచి వందకుపైగా ఉప ఉత్పత్తులను తయారు చేసే అవకాశం ఉంది. కానీ ఉమ్మడి గోదావరి జిల్లాల్లో చెప్పుకొనే స్థాయిలో పెద్ద పరిశ్రమలు లేవు. ఒకటి రెండు ఉన్నా అవి కేవలం క్వాయర్ పరిశ్రమలు మాత్రమే. ఇక్కడ పలు రకాల ఉత్పత్తులను తయారు చేసే పరిశ్రమలను ఏర్పాటు చేయ వచ్చని ప్రణాళిక సిద్ధం చేశారు. పరిశ్రమలు ఏర్పాటైతే స్థానికంగా యువతతోపాటు మహిళా స్వయంశక్తి సంఘాలు, రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు అధికంగా మేలు జరుగుతుంది.

త్వరలోనే కొబ్బరి అభివృద్ధి బోర్డు కార్యాలయం ఏర్పాటు



కొబ్బరి అభివృద్ధి బోర్డు ప్రాంతీయ కార్యాలయాన్ని విజయవాడ నుంచి కోనసీమకు తీసుకుని వచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేశాము. కేశనపల్లిలో కొబ్బరి ఆధారిత ఉత్పత్తుల కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు సిఎం చంద్రబాబు సుముఖంగా ఉన్నారు. దీనికి 25 ఎకరాలను సేకరించాలని సూచించారు. భూమి సేకరించిన తర్వాత కేంద్ర ప్రభుత్వం రూ.15 కోట్ల వరకూ సాయం అందిస్తుంది. త్వరలోనే కొబ్బరి బోర్డు కార్యలయం ఏర్పాటు చేస్తాం.

-దేవ వరప్రసాద్, ఎంఎల్ఎ, రాజోలు

బాణసంచా అమ్మకాలకు లైసెన్స్ తప్పనిసరి

కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్

ప్రజాశక్తి - అమలాపురం

అధికారులు జారీచేసిన తాత్కాలిక లైసెన్సులు పొందినవారు మాత్రమే బాణసంచా దుకాణాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. దీపావళి పర్వదినం సందర్భంగా దుకాణాలు ఏర్పాటు చేసుకొని బాణసంచా విక్రయించాలనుకునేవారు ముందస్తుగానే తాత్కా లిక దుకాణాలు నిర్వహించడానికి రెవెన్యూ, పోలీస్, అగ్నిమాపక శాఖ అధికారుల వద్ద అనుమతులు తీసుకోవాలన్నారు. తాత్కాలిక లైసెన్స్ పొందడానికి స్థానిక మండల పరిధిలోని రెవెన్యూ, పోలీస్, అగ్నిమాపక అధికారులకు దరఖాస్తు చేసుకున్న పిమ్మట వారు ఆ దరఖాస్తులను పరిశీలించి సంబం ధిత రెవెన్యూ డివిజనల్ అధికారికి అనుమతులు ఇవ్వచ్చని నివేదించిన తర్వాత సదరు రెవెన్యూ డివిజన్ అధికారి లైసెన్సులు జారీ చేస్తారని పేర్కొన్నారు. రెవెన్యూ పోలీస్ అగ్నిమాపక శాఖ అధికారులతో కూడిన ముగ్గురు సభ్యుల కమిటీ ఒక నిర్దేశిత ప్రాంతంలో బాణ సంచాలు విక్రయిం చడానికి ఎటువంటి ప్రమాదాలకు ఆస్కారం లేని ప్రాంతాలను గుర్తిస్తార న్నారు. ముగ్గురు సభ్యుల కమిటీ సూచించిన ప్రదేశాలలో మాత్రమే తాత్కాలిక లైసెన్సులు పొందిన వ్యాపారస్తులు అందరూ దుకాణాలు నిర్వహించు కోవాలని ఆయన తెలిపారు. లైసెన్సులు లేకుండా దుకాణాలు ఏర్పాటు చేసి బాణసంచాలు విక్రయిస్తే సంబంధిత దుకాణాలను సీజ్ చేసి దుకాణాల నిర్వహిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. జిల్లావ్యాప్తంగా అక్టోబర్ 29, 30, 31 తేదీల్లో మాత్రమే దుకాణాలు నిర్వహించాలన్నారు. అక్టోబర్ 31 న సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే బాసంచా విక్రయించాలన్నారు. దుకాణదారులు భద్రతపరంగా అన్ని జాగ్రత్తలు తీసుకొని అధికారులు జారీ చేసిన మార్గదర్శకాలను పాటిస్తూ ఎటువంటి ప్రమాదాలకు ఆస్కారం లేకుండా దుకాణాల నిర్వహించుకోవాలని కలెక్టర్ తెలిపారు.

మెప్మా అర్బన్ బజార్ ప్రారంభం

ప్రజాశక్తి - ముమ్మిడివరం


స్థానిక మున్సిపల్ కార్యాలయం అవరణలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (స్వయం సహాయక సంఘాల) అద్వర్యంలో ఏర్పాటు చేసిన మెప్మా అర్బన్ బజార్‌ను శుక్రవారం నగర పంచాయతీ ఛైర్మన్ కె.ప్రవీణ్ కుమార్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ బజా రులో స్వయం సహాయక సంఘాలకు చెందిన మహిళలు ఏర్పాటు చేసిన 30 స్టాల్స్‌లోని చేతి ఉత్పత్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల్లో ఆర్థిక అక్షరాస్యతను పెంపొంది ంచడానికి మెప్మా బజార్లు ఎంతో దోహదం చేస్తాయన్నారు. స్వయం సహాయక సంఘాలలోని మహిళలకు బ్యాంకుల ద్వారా అతి తక్కువ వడ్డీకి రుణాలను అందించడమే కాకుండా, రుణాలను పొందిన మహిళలు చిన్న చిన్న కుటీర పరిశ్రమలను ఏర్పాటు చేసుకుని వివిధ రకాల ఉత్పత్తులను తయారు చేసి, వాటిని మెప్మా అర్బన్ బజార్ ల ద్వారా అతి తక్కువ ధరలకే విక్రయించి, లాభాలను సాధించడం ద్వారా మహిళలు ఆర్థిక అక్షరాస్యతను సాధించవచ్చునన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, టిడిపి సీనియర్ నాయకుడు చెల్లి అశోక్, మాజీ కౌన్సిలర్ పిల్లి నాగరాజు, మెండి కమల తో పాటు మెప్మా సిటీ మిషన్ మేనేజర్ యస్.భాస్కర్, సిఒ రాజేశ్వరి, మెప్మా రిసోర్స్ పర్సన్లు, స్వయం సహాయక సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


మున్సిపల్ కార్యాలయ ఆవరణలో మెప్మా అర్బన్ బజార్‌ను ప్రారంభిస్తున్న ఛైర్మన్

ఆలమూరు 'ఎజిపి'గా విద్యా ప్రసన్న

ప్రజాశక్తి - ఆలమూరు

స్థానిక న్యాయస్థానం ఎజిపిగా (అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్) ప్రముఖ లాయర్ బూసి విద్యా ప్రసన్న నియమితులు కాగా బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ మేరకు శుక్రవారం ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు అందాయి. ఈ సందర్భంగా ప్రసన్న మాట్లాడుతూ బాధితులు, పీడితుల పక్షాన నిలబడి వారికి న్యాయం జరిగేట్లు చూస్తానని వ్యాఖ్యానించారు. పేదలు, మహిళా పక్ష పాతిగా, బడుగు బలహీనవర్గాల ప్రతినిధిగా, వారి సమస్యల పట్ల అవగాహన ఉన్న బూసి విద్యా ప్రసన్న ఎజిపిగా నియమితులు అవ్వడం అభినందనీయమని పలువురు అన్నారు.


విద్యా ప్రసన్న, ఎజిపి

డిప్యూటీ తహశీల్దారుగా రామచంద్రమూర్తి


ప్రజాశక్తి - ఆత్రేయపురం

మండల డిప్యూటీ తహశీల్దారుగా రాపాక దుర్గా రామచంద్రమూర్తి నియమితుల య్యారు. ఈయన శుక్రవారం బాధ్యతలను స్వీకరించారు. కొత్తపేట నుంచి ఇక్కడికి బదిలీపై వచ్చారు. రెవెన్యూ సమస్యలను సత్వరమే పరిష్కరిస్తానని అన్నారు.

ఆర్ఐగా భాను

మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా భాను నియమితులయ్యారు. ఈయన శుక్రవారం బాధ్యతలను స్వీకరించారు. రామచంద్రాపురం ఆర్‌డిఒ ఆఫీసు నుంచి బదిలీ పై ఇక్కడకు వచ్చారు.

కార్టూ'నిజం'



ముగ్గురికి టిడ్కో గృహాల అందజేత

ప్రజాశక్తి - రామచంద్రపురం

ఏ విధమైన ఆధారం లేని మూడు నిరుపేద కుటుంబాలకు టిడ్కో గృహాలను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్ ఉచితంగా అందజేశారు. శుక్రవారం పట్టణంలో కొత్తూరులో టిడ్కో గృహాలను ఆయా కుటుంబ సభ్యులకు మంత్రి అందించారు. ముందుగా రిబ్బన్ కట్ చేసి ముగ్గురు లబ్ధిదారుల కుటుంబాలతో మంత్రి గృహప్రవేశం చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇల్లు లేక కాలువ తూరలో కాపురం ఉంటున్న వారికి, అలాట్మెంట్ లెటర్లు అందజేశారు. వీరిలో మామిడి దుర్గమ్మ కుటుంబం రామచంద్రపురం పట్టణం పెద్ద వంతెన దగ్గర గల వెల్ల రోడ్డు చెట్టు కింద పదేళ్లగా సిమెంటు తూర లో నివాసముంటున్నారని వారికి ఇచ్చిన హామీ మేరకు ఈరోజు సింగిల్ బెడ్ రూమ్ టిట్కో గృహాన్ని కేటాయించామన్నారు. పట్టణానికే చెందిన చిన్న వయసులోనే భర్త చనిపోయి ఇబ్బందులు పడుతున్న దోమలపాటి నవిత, నిరుపేదరాలైన కొమ్మూరి ప్రమీలకు కూడా సింగిల్ బెడ్ రూమ్ టిడ్కో గృహాలను అందజేశామన్నారు. వీరందరికీ అలాట్మెంట్ లెటర్లతో పాటు నిత్యావసరసరుకులు, కూరగాయలు, దుస్తులు మంత్రి పంపిణీ చేశారు. అదేవిధంగా చిన్న వయసులోనే భర్తలు చనిపోయి నిరుపేదలుగా ఉన్న మహిళలకు స్వయం ఉపాధి కల్పించేందుకు వారి చేత చిన్న చిన్న పరిశ్రమలు ఏర్పాటు చేసి వారికి స్వయం ఉపాధి కల్పించేందుకు చర్యలు చేపడుతున్నామని మంత్రి వివరించారు. భర్త లేని తక్కువ వయసున్న మహిళలు 120 మందిని గుర్తించామని మంత్రి వివరించారు. వీరందరికీ రాష్ట్ర ప్రభుత్వ పరిశ్రమల శాఖ సహకారంతో 90 శాతం రాయితీతో పరిశ్రమలు ఏర్పాటు చేసుకునేందుకు అవకాశం కల్పిస్తామ న్నారు. మిగిలిన 10 శాతం లబ్ధిదారుల తరఫున మంత్రి స్వయంగా భరిస్తానని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో రామ చంద్రపురం మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, మున్సిపల్ కమిషనర్ ఓమ్మి అయ్యప్ప నాయుడు, టిడ్కో సిఎల్‌టిసి బిందు మాధవి, నాయకులు పంచమర్తి బాబురావు, వాసంశెట్టి సత్యం,ప్రజా ప్రతినిధులు అధికారులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.


నిరుపేదలకు టిడ్కో గృహాల పత్రాలు అందిస్తున్న మంత్రి సుభాష్

సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత

రామచంద్రపురం: అనారోగ్యసమస్యలతో బాధపడుతున్న ఇద్దరు వ్యక్తులకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మంజూరయ్యాయి. వీటిని మంత్రి వాసంశెట్టి సుభాష్ శుక్రవారం క్యాంప్ కార్యాలయంలోఅందజేశారు. రామచంద్రపురం మండలం ఉండూరు గ్రామానికి చెందిన అనుసూరి రాంబాబు, పట్టణానికి చెందిన గుత్తుల ముత్యాల రాజు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న నేపథ్యంలో మెరుగైన వైద్యం చేయించుకోవడానికి ఆర్థిక సాయం చేయాలని గత సెప్టెంబర్ లో సిఎం సహాయ నిధికి దరఖాస్తుచేసుకున్నారు. వారి అనారోగ్య సమస్యలను గుర్తించిన ప్రభుత్వం సిఎం సహాయ నిధి నుంచి నిధులు విడుదల చేసింది. సిఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ.40 వేల చెక్కును అనుసూరి రాంబాబుకు, రూ.75,699 ల చెక్కును గుత్తుల ముత్యాలరాజుకు మంత్రి అందజేశారు. కార్యక్రమంలో అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

గరుడ వాహనంపై దర్శనమిచ్చిన మలయప్ప స్వామి

ప్రజాశక్తి - ఆత్రేయపురం

వాడపల్లి వెంకన్న శుక్రవారం గరుడ వాహనంపై మలయప్ప అలంకరణలో యాత్రికులకు దర్శనమిచ్చారు. వాడపల్లి శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో 12 వార్షిక బ్రహ్మోత్సవాలు 5వ రోజు శుక్రవారం ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా స్వామివారికి పండితులు ఖండవల్లి ప్రసాదాచార్యులు ఆధ్వర్యంలో అర్చక స్వాముల బందం పూజాది కార్యక్రమాలను నిర్వహించారు. ఉదయం నుండి స్వామివారికి సంకల్పము, విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనము, పంచామత మండపారాధన, శోభాయాత్రగా గోదావరీ నదీ జల సంగ్రహణ, మహాస్నపనము, ప్రధాన హెూమములు, లక్ష కుంకుమార్చన నీరాజన మంత్రపుష్పం కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా సన్నాయి మేళాలు భాజా భజంత్రీలు నడుమ ఊరేగింపుగా గోదావరి నది జల సంగ్రహణ కార్యక్రమం జరిగింది. ఆలయ డిసి నల్లం సూర్య చక్రధర్‌రావు దంపతులు, లొల్ల గ్రామసర్పంచ్ కాయల జగన్నాథం దంపతులు, ముదునూరి వెంకటరాజు దంపతులు బ్రహ్మోత్సావాల్లో పాల్గొన్నారు. రాత్రి 8 గంటలకు మలయప్ప అలంకరణతో గరుడవాహనం పై స్వామి వారు ఆలయం మాడవీధుల్లో విహరించారు. వాహన సేవలో అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాదుర్, కొత్తపేట ఎంఎల్ఎ బండారు సత్యానందరావు పాల్గొన్నారు. అనంతరం స్వామివారికి గ్రామోత్సవం జరిగింది. కార్యక్రమంలో యాత్రికులు పాల్గొన్నారు. యాత్రికులకు ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు ఏర్పాట్లు చేశారు.


గరుడవాహనంపై విహరిస్తున్న వాడపల్లి వెంకన్న

పలుచోట్ల రెవెన్యూ గ్రామసభలు


ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఆలమూరు తహశీల్దార్ ప్రకాష్ బాబు

ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్లాలో శుక్రవారం గ్రామాల్లో రెవెన్యూ గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు రైతుల నుంచి అర్జీలు స్వీకరించారు.

ఆలమూరు: రైతులు తమ భూ సమస్యలపై గ్రామ రెవెన్యూ సభలను సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ కెజె.ప్రకాష్ బాబు అన్నారు. పెదపల్ల పంచాయతీ వద్ద ఆయన ఆధ్వర్యంలో సిబ్బందితో గ్రామ రెవెన్యూ సభ శుక్రవారం నిర్వహించారు. ఇందులో రైతులు తమ భూ సమస్యలపై ఫిర్యాదులు దరఖాస్తుల రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ సమస్యలు ఐదు రకాలుగా ఉన్నాయన్నారు. అవి జాయింట్ ఫీల్డ్ విభజన, పట్టాదారు పేరు నమోదు, జాయింట్ ఫీల్డ్ ముటేషన్, విస్తీర్ణం నందు వ్యత్యాసం, సర్వేనెంబర్ కొర్లేషన్ సవరణగా ఉన్నాయి. వీటి కొరకు ఫిర్యాదుదారులు దరఖాస్తుల రూపంలో అందజేయగా స్వీకరిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు సలాది నాగేశ్వరరావు, నెక్కంటి సూర్య ప్రకాషరావు, గారపాటి త్రిమూర్తులు, గారపాటి శ్రీను, ఆర్ఐ రామాయమ్మ, మండల సర్వేయర్ ప్రభావతి, కార్యదర్శి వి.వేణు, విఆర్ఒలు, సర్వేయర్లు, పాల్గొన్నారు.

కపిలేశ్వరపురం: గ్రామాల్లో నిర్వహిస్తున్న రెవెన్యూ గ్రామ సభలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సర్పంచ్ చంద్రు మంగాయమ్మ అన్నారు. శుక్రవారం వడ్లమూరు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ సర్పంచ్ మంగయమ్మ అధ్యక్షతన జరిగిన రెవెన్యూ గ్రామ సభలో తహశీల్దార్ పి.చిన్నారావు పాల్గొని మాట్లాడారు . రీ సర్వేలో పొరపాట్లను సరిదిద్దేందుకే ప్రభుత్వం రెవెన్యూ గ్రామసభ నిర్వహిస్తున్నా మన్నారు. అనంతరం వివిధ సమస్యలపై రైతులు అందించిన దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో చంద్రు వెంకట్రావు, పుట్టా వెంకన్న బాబు, గ్రామ విఆర్ఒ అబ్దుల్ కరీం, రెవెన్యూ అధికారులు, విఆర్ఒలు సిబ్బంది, రైతులు తదితరులు, పాల్గొన్నారు.



వడ్లమూరు మాట్లాడుతున్న తహశీల్దార్ పి.చిన్నారావు

ఆధార్ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న ఆధార్ క్యాంప్ లను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కామనగరువు సర్పంచ్ నక్క అరుణకుమారి అన్నారు. అమలాపురం మండలం కామనగరువు గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆధార్ క్యాంప్‌ను సర్పంచ్ శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు నక్క చంద్రశేఖర్, ఎంపిటిసి సభ్యుడు మెండు గంగాభవాని, కార్యదర్శి సురపరాజు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. **మామిడికుదురు:** గ్రామాలలో ఏర్పాటు చేస్తున్న ప్రత్యేక ఆధార శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఒ కె.వెంకటేశ్వరరావు కోరారు మామిడికుదురు, బి.దొడ్డవరం గ్రామాల్లో శుక్రవారం ఆధార్ శిబిరాలను ఏర్పాటు చేశారు మామిడికుదురులో 35 మంది, బి దొడ్డవరంలో 27మంది ఆధార్ సేవలు వినియోగించుకున్నారని ఆయన తెలిపారు.


కామనగరువులో ఆధార్ క్యాంప్ ప్రారంభించిన సర్పంచ్

భూసేకరణ ప్రక్రియ వేగవంతానికి చర్యలు

ప్రజాశక్తి - అమలాపురం

జాతీయ రహదారులు, రైల్వే లైన్ల ఏర్పాటుకు సంబంధించి భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయడానికి చర్యలు చేపట్టాలని రాష్ట్ర భూ పరిపాలన ముఖ్య కమిషనర్ జి.జయలక్ష్మి వివిధ జిల్లాల జాయింట్ కలెక్టర్లు, ఆర్‌డిఒలను ఆదేశించారు శుక్రవారం ఆమె కా ర్యాలయ సంయుక్త కార్యద ర్శులతో అమరావతి నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వ హించి వివిధ జిల్లాలలో జాతీయ రహదారులు బైపాస్ రోడ్లు, రైల్వేలైన్ల ఏర్పాటుకు సంబంధించి భూసేకరణ ప్రక్రియలపై సమీక్షించారు. సిసిఎల్ఎ జయలక్ష్మి భూసేకరణ అవార్డులు జారీ, భూములు స్వాధీనపరచుకోవడం, భూముల విస్తీర్ణం, వివిధ రకాల ప్యాకేజీల అమలు తీరు, నిర్వాసితులకు భూ నష్ట పరిహారాలు, స్ట్రక్చర్ నష్ట పరిహారాలు అందించడం పునరావాసచర్యలు కోర్టు కేసులు, కిలోమీటర్ల వారీగా భూవిస్తీర్ణాలపై మరియు పెండింగ్ అంశాలపై సమీ క్షించారు. అనంతరం ఆమె మాట్లాడారు. పలు అంశాలపై జాయింట్ కలెక్టర్లతో చర్చించారు. అన్ని శాఖల మధ్య సమన్వ యంతో పనులు వేగంగా పూర్తి చేయడానికి ఒక టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటు తోపాటుగా అన్ని విభాగాలతో కలిపి ఒక పోర్టల్ ఏర్పాటు చేసి సమస్యలకు సత్వర పరిష్కారం చూపుతామని ప్రభుత్వం నిర్దేశించిందన్నారు. కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి తదితరులు పాల్గొన్నారు


సూచనలు ఇస్తున్న మధుసూదన్‌రావు

'అపార్'ను వేగవంతం చేయాలి

ప్రజాశక్తి - కొత్తపేట

ఆటోమేటెడ్ పర్మినెంట్ అకాడమిక్ అకౌంట్ రిజిస్ట్రి(అపార్)ను వేగవంతం చేయాలని సమగ్ర శిక్ష అభియాన్ డిప్యూటీ కలెక్టర్ ఎ.మధుసూదన్‌రావు ఉపాధ్యాయులకు సూచించారు. కొత్తపేట మండలం గంటి జెడ్‌పి హైస్కూల్‌ను శుక్రవారం ఆయన సందర్శించారు. ముందుగా పాఠశాల విద్యార్థుల హాజరు, మంచినీరు మరియు టాయిలెట్లను పరిశీలించారు. అనంతరం మధ్యాహ్న భోజనలో భాగంగా విద్యార్థులకు ఆహారాన్ని వడ్డించారు. ఆహారాన్ని రుచి చూసి సంతృప్తిని వ్యక్తం చేశారు. అపార్ డేటా ప్రొగ్రెస్ ను ఇంచార్జ్ హెచ్ఎం బండారు శ్రీనివాసరావును అడిగి తెలుసు కున్నారు. విద్యార్థుల అపార్ డేటాను పూర్తి చేయాలని ఆదేశించారు. ఆయన వెంట సమగ్ర శిక్ష అభియాన్ కమ్యూనిటీ మొబలైజేషన్ ఆఫీసర్ బి. సుబ్రమణ్యం ఉన్నారు.


పరామర్శిస్తున్న ఎంపీ హరీష్, నాయకులు

నాగబాబుకు ఎంపీ హరీష్ పరామర్శ

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న గొల్లవిల్లికి చెందిన పంచాయతీ వార్డు సభ్యుడు జనసేన నాయకుడు నాగిరెడ్డి నాగబాబును శుక్రవారం అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్ పరామర్శించారు. నాగబాబు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అంతకు ముందు ఉప్పలగుప్తంకు చెందిన మాజీ ఎంపిటిసి, సీనియర్ టిడిపి నాయకుడు పోలిశెట్టి భాస్కరరావు భార్య శాంతకుమారి ఇటీవల మరణించింది ఈ సందర్భంగా భాస్కర రావును, ఆయన కుమారుడు శివను కూడా ఎంపీ హరీష్ పరామర్శించారు. పరామర్శించిన వారిలో మాజీ జెడ్పిటిసి సభ్యుడు, టిడిపి రాష్ట్ర వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు దేశంశెట్టి లక్ష్మీనారాయణ,టిడిపి మండల అధ్యక్షుడు అరిగెల నానాజీ మద్దిం శెట్టి సీతారామస్వామి, అరిరగెల నరేష్, జన సేన పార్టీ నాయకులు చిక్కం సూర్య మోహన్, మంచెం బాలకృష్ణ తదితరులు ఉన్నారు.

నేరాలు ఘోరాలు

ప్రమాదవశాత్తూ పడి వ్యక్తి దుర్మరణం

ప్రజాశక్తి - పిఠాపురం

మండలంలోని కందరాడ గ్రామంలో బాలాజీ రైస్ మిల్ షెడ్డు పనిచేస్తూ ప్రమాదవశాత్తు పడి వ్యక్తి మృతి చెందాడు. రాయవరం మండలం పసలపూడి గ్రామానికి చెందిన పి.వెంకటరమణ రైస్ మిల్లులో గత మూడు రోజుల నుంచి షెడ్ పని చేస్తున్నాడు. శుక్రవారం పని చేస్తుండగా ప్రమాదవశాత్తు కింద పడడంతో తలకు బలమైన గాయం అయ్యి మరణించాడు. సమాచారం తెలుసుకున్న రూరల్ ఎస్ఐ గుణశేఖర్ సంఘటన స్థలాన్ని పరిశీలించి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడు వెంకటరమణకు భార్య, పాప, బాబు ఉన్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని పిఠాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

సిహెచ్‌సిలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - తాళ్లరేవు

స్థానిక సిహెచ్‌సిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో ఒక వృద్ధుడు మృతి చెందాడు. గుర్తు తెలియని వ్యక్తి కావడంతో అతని మృతదేహాన్ని కాకినాడ జిజిహెచ్ మార్చురీకి తరలించామని కోరంగి ఎస్ఐ సత్యనారాయణ తెలిపారు. మృతిడి శరీరంపై లేత పసుపు రంగు చొక్కా, నలుపు రంగు నిక్కరు ధరించి సుమారు వయస్సు 55 నుంచి 60 వయస్సు కలిగి ఉన్నాడు. ఎవరికైనా ఈ వ్యక్తి గురుంచి తెలిస్తే వెంటనే కోరింగ పోలీస్ స్టేషన్ నెంబర్ 9440796558కు తెలియచేయాలని కోరారు.

పిఠాపురంలో కల్తీ నెయ్యి స్వాధీనం

ప్రజాశక్తి - పిఠాపురం

పట్టణంలో కల్తీ నెయ్యి పట్టు పడడం కలకలం రేగింది. స్థానిక లయన్స్ క్లబ్ ఏరియాలో ఓ ఇంట్లో డబ్బాలలో ఉంచిన కల్తీ నెయ్యిని అధికారులు శుక్రవారం స్వాధీనం చేసుకున్నారు. కల్తీ నెయ్యి తయారవుతుందన్న సమాచారంతో మున్సిపల్, పోలీసులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఎన్.కనకారావు మాట్లాడుతూ తమకు అందిన సమాచారం మేరకు పద్మావతి నగర్‌లోని బి.ఫణిప్రసాద్ ఇంట్లో తనిఖీలు నిర్వహించామని జంతువుల కొవ్వు, డాల్డాతో చేసి నిల్వ ఉంచిన 315 కేజీల కల్తీ నెయ్యిని పట్టుకున్నామన్నారు. కల్తీ నెయ్యిని సీజ్ చేసి దానిని ధ్వంసం చేస్తామని, తయారీదారులపై కేసు నమోదు చేస్తామని కమిషనర్ తెలిపారు.

విద్యార్థిని హాసిని అదృశ్యంపై కేసు నమోదు

ప్రజాశక్తి - ఆలమూరు

టెన్త్ విద్యార్థిని హాసిని స్కూల్‌కి అంటూ వెళ్లి అదృశ్యమైన ఘటనపై ఆమె తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు శుక్రవారం పోలీసులు కేసు నమోదు చేశారు. ఆలమూరు ఎస్ఐ ఎం.అశోక్ తెలిపిన వివరాలు ప్రకారం.. మండలంలోని చెముడులంకకు చెందిన కొంచాడ రాజు, సుజాతల కుమార్తె హాసిని స్థానిక జెడ్పి హైస్కూల్లో పదవ తరగతి చదువుతోంది. ఈ నెల 23న బుధవారం ఉదయం ఎప్పటిలాగే తన స్నేహితురాలు దేవితో కలసి పాఠశాలకు వెళ్ళింది. అయితే కొంత సమయం తరువాత తల్లిదండ్రులైన రాజు, సుజాతలకు క్లాస్ టీచర్ ఫోన్ చేసి మీ అమ్మాయి స్కూలుకు రాలేదని తెలియజేశారు. విద్యార్థిని హాసిని కోసం ఆ రోజంతా గాలించి బంధుమిత్రులను సంప్రదించగా ఆచూకీ దొరకకపోవడంతో స్నేహితురాలు దేవిని అడగగా మీ అమ్మాయి మడికికి చెందిన సతీష్ అనే అబ్బాయితో వెళ్లిపోయిందని చెప్పింది. దీనిపై విద్యార్థిని హాసిని తల్లిదండ్రులు వచ్చి ఆలమూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై ఎస్ఐ అశోక్ కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

గడ్డి మందు తాగిన యువకుడు దుర్మరణం

ప్రజాశక్తి - ముమ్మిడివరం

తల్లిదండ్రులు మందలించారనే మనస్థాపంతో ఈ నెల 23న యువకుడు గడ్డి మందు తాగాడు. అతడిని ఆసుపత్రికి తరలించగా ఈ నెల 24న చికిత్స పొందుతూ మరణించాడు. శుక్రవారం పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని రాజు పాలెంకు చెందిన తాడాల దుర్గాప్రసాద్ (25) తల్లిదండ్రులతో కలిసి ముమ్మిడివరం పోలీస్ క్వార్టర్స్ వెనుక నివసిస్తున్నాడు. ఇతడు ఆఫ్టింగ్ డ్రైవర్ గా పనిచేస్తున్నాడు. దుర్గాప్రసాద్ సోదరి అనారోగ్యానికి గురవటంతో పుట్టింటి దగ్గరే ఉండి వైద్య సేవలు పొందుతోంది. వైద్య సేవలకు డబ్బులు లేకపోవడంతో దుర్గాప్రసాద్‌ను తల్లిదండ్రులు సొమ్ములు ఇవ్వట్లేదని మందలించారు. దీనితో మనస్తాపానికి గురైన అతడు ఈనెల 23న గడ్డి మందు తాగి అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. దీంతో అతనిని చికిత్స కోసం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్య సేవలకు కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అతను అక్కడ చికిత్స పొందుతూ గురువారం సాయంత్రం మరణించాడు. ఈ మేరకు ఎస్ఐ డి.జ్వాలా సాగర్ కేసు నమోదు చేసి, ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

కిడ్నాప్‌నకు యత్నించిన వారిపై కేసు నమోదు

ప్రజాశక్తి - కొత్తపేట

కపిలేశ్వరం మండలం కోరుమిల్లి గ్రామానికి చెందిన దంగేటి వెంకటరత్నం కుమార్తెను కిడ్నాప్ చేయటానికి ప్రయత్నించారని ఆమె తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలిశెట్టి కృష్ణతో సహా తొమ్మిది మంది కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ జి.సురేంద్ర శుక్రవారం తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇవి. ఈనెల 20న దంగేటి వెంకటరత్నం ఆమె కుమార్తెతో అంబాజీపేట మండలం ముక్కామల గ్రామం బంధువులు ఇంటికి వెళ్లింది. వారు తిరిగి వస్తుండగా కొత్తపేట బోడుపాలెం వంతెన దాటిన తరువాత సాయిబాబా గుడి సమీపంలో కోరుమిల్లి గ్రామానికి చెందిన పోలిశెట్టి కృష్ణ స్నేహితులతో కలిసి తల్లి, కుమార్తెను అడ్డగించాడు. ఈ సందర్భంగా కృష్ణ కుమార్తె తల్లితో మాట్లాడుతూ మీ కుమార్తె, నేను ప్రేమించుకుంటున్నామని తెలిపాడు. దీనిపై ఈనెల 23న కుమార్తె తల్లి తన కుమార్తెను కిడ్నాప్ చేసేందుకు ప్రయత్నం చేశాడని కృష్ణ, అతని స్నేహితులపై పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

విద్యుత్ ఉప కేంద్రం నిర్మాణ పనులు పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్

ప్రజాశక్తి - అమలాపురం

లో వోల్టేజ్ సమస్యను అధిగమించి నాణ్యమైన విద్యుత్తు నిరంతరాయంగా సరఫరా చేసేందుకై సుమారు రూ.206 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన 400 కెవి విద్యుత్ ఉప కేంద్రం నిర్మాణ పనులు నిర్దేశిత గడువు లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ మెగా ఇంజనీరింగ్ కాంట్రాక్టర్లను ఆదేశించారు. శుక్రవారం స్థానిక మండల పరిధిలోని అయినవిల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న 400 కెవి విద్యుత్ ఉప కేంద్రం నిర్మాణ పనులను ఆయన పరిశీలన చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంత రైతులు పారిశ్రామికవేత్తలు ఆక్వా రంగం, గృహ అవరాలకు నాణ్యమైన విద్యుత్తును నిరంతరాయంగా సరఫరా చేసేందుకై ప్రతిపాదించిన ఈ ప్రాజెక్టును ప్రజలకు అందుబాటులోకి తేవాలని సూచించారు. రావులపాలెం నుండి అయినవిల్లి వరకు సుమారు 36 టవర్లను నిర్మించి నాణ్య మైన విద్యుత్తును నిరంత రాయంగా సరఫరా చేసేం దుకు అన్ని చర్యలు పటి ష్టంగా చేపట్టాలని ఆయన ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన అయినవిల్లి ప్రాంత రైతాంగానికి విద్యుత్ సరఫరాలో ప్రస్తుతం ఉత్పన్నమవుతున్న సమస్యలను ఆయన అడిగి తెలుసు కున్నారు. ఈ సబ్ స్టేషన్ నిర్మాణం పూర్తయితే రైతాంగం సూచించిన సమస్యలు ఇకపై ఉత్పన్నం కావన్నారు. కార్యక్రమంలో ట్రాన్స్‌కో సూపరింటెండెంట్ ఇంజినీర్ ఎస్.రాజబాబు, డిఇలు పుల్లయ్య, రవికుమార్, విజయానంద్ మెగా ఇంజనీరింగ్ కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



నిర్మాణ పనులు పర్యవేక్షిస్తున్న జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్

వాకతిప్ప పిహెచ్‌సిలో హెల్త్ సూపర్‌వైజర్‌పై విచారణ

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

మండలంలోని వాకతిప్ప పిహెచ్‌సిలో హెల్త్ సూపర్‌వైజర్ సత్యవతిపై వచ్చిన ఫిర్యాదు పై అడిషనల్ డిఎంహెచ్ఒ భరత లక్ష్మి శుక్రవారం విచారణ చేపట్టారు. సూపర్‌వైజర్ రెగ్యులర్ గా విధులకు హాజరు కావడం లేదంటూ అందిన ఫిర్యాదుపై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విచారణ జరిపేందుకు వచ్చినట్లు అడిషనల్ డిఎంహెచ్ఒ భరత లక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె ఎఎన్ఎంలు, ఆశాల నుంచి లిఖితపరంగా వివరాలు సేకరించారు. నివేదికను ఉన్నతాధికారులకు అందజేయనున్నట్లు తెలిపారు. ఆ గ్రామ ఎంపిటిసి సభ్యుడు ప్రసన్న కుమార్ మాట్లాడుతూ ఆసుపత్రిలో వైద్య సేవలు సంతృప్తికరంగా లేవంటు అడిషనల్ డిఎం హెచ్ఒ దృష్టికి తీసుకు వెళ్ళగా పరిశీలిస్తానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌సి వైద్యాధికారులురాకేష్‌చౌదరి, చంద్రమౌళి, ఎఎన్ఎంలు, ఆశాలు, పిహెచ్‌సి సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థిని వెన్నెల ఆత్మహత్యపై న్యాయ విచారణకు డిమాండ్


ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని చెముడులంక శ్రీ షిరిడీ సాయి విద్యానికేతన్ స్కూల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని చెక్కపల్లి వెన్నెల(15) ఆత్మహత్య ఘటనపై న్యాయమైన విచారణ జరపాలని ఎఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. విద్యార్థి సంఘాలు శుక్రవారం పాఠశాల ఆవరణము నందు ధర్నా నిర్వహించి, నిరసన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ రవికుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా సెలవు రోజులలో పాఠశాల నడుపుతున్నారని జిల్లా ఉన్నతాధికారులకు బాలిక ఫిర్యాదు చేయడంతో పాఠశాల యాజమాన్యం వేధించిన కారణంగా విద్యార్థి వెన్నెల ఆత్మహత్య చేసుకుందని విద్యార్థిని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారని అన్నారు. విద్యాశాఖ అధికారులు పట్టించుకోకుండా యాజమాన్యంతో కుమ్మక్కై మౌనం పాటిస్తున్నారని ఆరోపించారు. దీనిపై న్యాయమైన సమగ్ర విచారణ జరిపించి ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పనిచేస్తున్న పాఠశాల గుర్తింపు రద్దు చేయాలన్నారు. అలాగే ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా జిల్లాలో అన్ని విద్యాసంస్థలకి కనువిప్పు కలిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య డిమాండ్ చేసింది. కార్యక్రమంలో జిల్లా కో కన్వీనర్ వెంకట్, కొత్తపేట నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శి లు సురేష్ సందీప్, కమిటీ నాయకులు శ్రీరామచంద్ర, కుమార్, శ్యామ్, మండపేట నియోజకవర్గ కన్వీనర్ భాను కార్తిక్, అమలాపురం నియోజకవర్గ కన్వీనర్ సతీశ్, పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

'ఉచిత గ్యాస్ పంపిణీ' అమలుకు చర్యలు

ప్రజాశక్తి - అమలాపురం

రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీకి అనుగుణంగా సంవత్సరానికి ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ అమలు చేయడానికి చర్యలు చేపట్టిందని జిల్లా జెసి టి.నిషాంతి అన్నారు. అమరావతి నుంచి శుక్రవారం పౌరసరఫరాల శాఖ కమిషనర్ జి.వీర పాండ్యన్, డిసిఎస్ మనజీర్ జిలానిలు జిల్లా జెసిలతో ఖరీఫ్‌లో ధాన్యం సేకరణ, ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ, చౌక ధరల దుకా ణాలు నిర్వహణ, ధరల నియంత్రణ అంశాలపై వీడియో కాన్ఫ రెన్స్ నిర్వహించారు. అనంతరం జిల్లా జెసి టి.నిషాంతి మాట్లాడుతూ ప్రస్తుతం అమల్లో ఉన్న గ్యాస్ కనెక్షన్ నెంబరు ఆధార్ నెంబరు, రైస్ కార్డు నెంబరు డేటా బేస్ లో ఉన్నవారు ఈ పథకానికి అర్హులవుతారన్నారు. అటువంటి డేటాను డిపార్ట్మెంట్ డేటాతో సరిపోల్చుకున్నాక అర్హులుగా నిర్ధారించబడతారన్నారు. అర్హులైన లబ్ధిదారులు ఈనెల 29 నుంచి మార్చి 30వ తేదీలోపు ఒకటి సిలిండర్ బుక్ చేసుకోవాలన్నారు..ఆ విధం గా బుక్ చేసుకున్న సిలిండర్ కు లబ్ధిదారుడు ధరను ఆన్లైన్‌లోగాని ఆఫ్లైన్లోగాని చెల్లించా లన్నారు.ఆ సిలిండర్ లబ్ధిదారునికి ఇవ్వబడ్డ తర్వాత అతని అకౌంట్లో ఆయిల్ కంపెనీ వారి సబ్సిడీ జమచేస్తారన్నారు లబ్ధిదారు నికి 24 గంటల లోపల సబ్సిడీ సొమ్ములు జమ చేయబడుతుందన్నారు..ఈ సంవత్సరం ఒక సిలిండర్ పొందాక ఆ వినియోగ దారులకి వచ్చే సంవత్సరం మూడు బ్లాకుల్లో ఉచిత సిలిండర్లు అందజేయబడ తాయన్నారు.ఏప్రిల్ ఆగస్టు మార్చి నెలలో ఈ బ్లాకులు ప్రారంభమవుతాయనీ.ఈ పథకంలో ఏ కారణం చేతనైన పేరు మిస్ అయితే వారు సంబంధిత గ్యాస్ కంపెనీని సంప్రదించవచ్చుననీ ఆమె స్పష్టం చేశారు ధాన్యం సేకరణకు సంబంధించి రాండమైజేషన్ ప్రక్రియను రద్దు చేయడం మూలంగా రైతులు తమకు ఇష్టం వచ్చిన మిల్లు లను ఎంపిక చేసుకుని ఆరు గాలం శ్రమించి పండిం చిన ధాన్యాన్ని రైతులు తర లించి అమ్ముకునే వెసులు బాటు ఉందన్నారు నవంబర్ ఆరో తేదీ నుండి ధాన్యం కొనుగోలు కేంద్రాలు జిల్లాలో ప్రారంభించడం జరుగు తుందన్నారు కందిపప్పు, పంచదార నవంబర్ మాసానికి అందు బాటులో ఉంచామన్నారు. ఎడిబుల్ ఆయిల్స్ ప్రత్యేక కౌంటర్ల ద్వారా సరఫరా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల జిల్లా మేనేజర్ బాల సరస్వతి, జిల్లా పౌర సరఫరాల అధికారి ఉద య భాస్కర్, సహాయ మేనేజర్ నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న అంబేద్కర్ కోనసీమ జిల్లా జెసి టి.నిషాంతి

పేరు మార్పు

ఇందుమూలముగా యావన్మందికి తెలియచేయునది ఏమనగా, మా క్లయింటు అయిన **రెడ్డి సర్వేశ్వరరావు** తన పేరును **గోదావరి సర్వేశ్వరరావు** గా మార్పు చేసుకొనుచున్నారు. దీని నిమిత్తం ఎవరికైనా ఎటువంటి అభ్యంతరములు ఉన్న ఎడల ఈ రోజు లగాయితు 7 రోజులలోగా మీ యొక్క అభ్యంతరాలను తెలియచేయవల సిందిగా తెలియచేస్తున్నాము. తదుపరి వచ్చు అభ్యంతరములు పరిగణింపబడవు.

N.BHASKARA RAO,
M.Com., B.L., Advocate
N.V.V.S.RAMACHANDRA RAO
M.A., LLB, Advocate
NIDADAVOLE
Cell: 9550512541, 9394054651

పలు గ్రామాల్లో పశుగణన ప్రారంభం

ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్లాలోని పలు గ్రామాల్లో పశుగణన కార్యక్రమాన్ని శుక్రవారం అధికారులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో పశువుల వివరాలను లెక్కించారు.

అమలాపురం రూరల్: ప్రభుత్వ ఆదేశాలతో నిర్వహిస్తున్న భారత్ పశుగణన కార్యక్రమం శుక్రవారం అమలాపురం మండలం రెడ్డిపల్లి గ్రామంలో సర్పంచ్ కరాటం ప్రసన్న ప్రవీణ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలో గేదెలు, ఆవులు, మేకలు, పందులు, కోళ్ళ తదితర 16 రకాల పెంపుడు జంతువులు ఎన్ని ఉన్నాయన్న దాని పై వివరాలను సచివాలయం సిబ్బంది సేకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యురాలు సత్తి ఆదిలక్ష్మి, శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కె.మనోహర్, కార్యదర్శి స్వాతి, విఆర్ఒ గంధం దొరబాబు, వ్యవసాయ శాఖ అధికారిని ఎన్.వెంకటలక్ష్మి, వెటర్నరీ అసిస్టెంట్ షేక్ అమీర్, సచివాలయం సిబ్బంది లావణ్య,ఆర్ మహేష్,పాల్ ,ఎన్ సతీష్, సలాది సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

రామచంద్రపురం: ఈనెల 25 నుంచి జిల్లాలో ఈ నెల 25వ తేదీ నుంచి పశుగణన ప్రారంభమైందని వెల్ల పశువైద్యులు పి. రామచంద్రరావు తెలిపారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఐదేళ్లకు ఒకసారి పశుగణన నిర్వహిస్తారనివివరంచారు పశుగణన చేపట్టడం ద్వారా పశువులకు ఎన్ని టీకాలు కావాలి ఎన్ని మందులు అవసరం అవుతాయి అని తద్వారా బడ్జెట్ కేటాయింపులు జరుగుతాయన్నారు. పశు గణన యొక్క ప్రాముఖ్యతను తెలియజేసి ఇంటింటికి పశు వైద్య సిబ్బంది పశుగణన సర్వే నిమిత్తం వచ్చిననప్పుడు గణనకు రైతులు, గ్రామస్తులు సహకరించాలని కోరారు. పశుగణన యొక్క పోస్టర్ వెల్ల పంచాయతీ నందు ఆవిష్కరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వీరబోయిన సూరిబాబు, ఎంపిటిసి చిక్కాల స్వామి, గ్రామ కార్యదర్శి సుబ్రహ్మణ్యం, కప్పల నరేంద్ర, హాసనబాద, వెల్ల సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



రెడ్డిపల్లిలో నిర్వహించిన పశుగణన కార్యక్రమంలో పోస్టర్ ఆవిష్కరించిన సర్పంచ్ తదితరులు

పశుగణన పోస్టర్ ఆవిష్కరణ

మామిడికుదురు: లూటుకుర్రు లో సర్పంచ్ అడబాల రామసత్యనారాయణ (తాత కాపు)ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆదేశాలతో నిర్వహిస్తున్న భారత్ పశుగణన పోస్టర్నుశుక్రవారం ఆవిష్కరించారు గ్రామంలో గేదెలు, ఆవులు. మేకలు. పందులు, కోళ్ల మొదలగు 16 రకాల పెంపుడు జంతువులు ఎన్ని ఉన్నాయి తదితతర వివరాలను సచివాలయం సిబ్బందికి వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి, వెటర్నరీ అసిస్టెంట్,. సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

హెల్త్ సెంటర్‌కు వీల్‌చైర్ల బహూకరణ

ప్రజాశక్తి - కొత్తపేట

కమ్యూనిటీ హెల్త్ సెంటర్(ఏరియా ఆసుపత్రి) వికలాంగు పేషెంట్లు సౌకర్యార్థం కొత్తపేట స్టేట్ బ్యాంక్ బ్రాంచ్ సౌజన్యంతో ఐదు వీల్‌చైర్లను బ్రాంచ్ మేనేజర్‌రెడ్డి శివస్వామి చేతుల మీదుగా అందజేసినట్లు ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జి.దుర్గాప్రసాద్ తెలియజేశారు. శుక్రవారం స్థానిక ఏరియా ఆసుపత్రిలో వీటిని అందజేశారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ ప్రతి ఏటా స్టేట్ బ్యాంక్ వారోత్సవాలను పురస్కరించుకుని తమ వంతు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ ఏడాది కమ్యూనిటీ హెల్త్ సెంటర్కు చైర్లను బహూకరించారని తెలిపారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ మోర్త వంశీ, మనోహర్, రవి, ప్రసాద్, నాయుడు, గనిరాజు తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న ఎస్‌బిఐ మేనేజర్ తదితరులు

NOTICE
IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE :: RAMACHANDRAPURAM
IA.NO. 75/2024 IN I.A.NO. 1332/2012 IN O.S.NO. 15/2010

BETWEEN:
UNDAVILLI GANGA SATYA BHAWANI, WIFE OF NARAYYA CHOWDARY, AGE: 64 YRS., LAND LORD., RESIDNT OF YANAMADALA, RAMACHANDRAPURAM MANDAL, RAMACHANDRAPURAM JCJC LIMITS ...PETITIONER

1. M.Srinivas (died) and others
2. MEDISETTI VIJAYA LAKSHMI, W/O. SRINIVAS, HINDU, AGE: 45 YRS, BUSINESS., DOOR NO. 28-5-15,16, ANISETTI VARI SAVARAM, RAMACHANDRAPURAM, & JCJC LIMITS.
3. MEDISETTI NARENDRA @ SUBBA RAO SON OF MEDISETTI SRINIVAS, AGED 25 YEARS, RESIDENT OF DOOR NO. 28-5-15,16, ANISET VARI SAVARAM, RAMACHANDRAPURAM TOWN AND MANDAL, & JCJC
4. MEDISETTI SUBHASHINI DAUGHTER OF MEDISETTI SRINIVAS, AGED 21 YEARS, RESIDENT OF DOOR NO. 28-5-15,16, ANISETTE VARI SAVARAM, RAMACHANDRAPURAM TOWN AND MANDAL, & JCJJC limits ...RESPONDENTS

To.,
3. MEDISETTI NARENDRA @ SUBBA RAO SON OF MEDISETTI SRINIVAS, AGED 25 YEARS, RESIDENT OF DOOR NO. 28-5-15,16, ANISET VARI SAVARAM, RAMACHANDRAPURAM TOWN AND MANDAL, & JCJC.
4. MEDISETTI SUBHASHINI DAUGHTER OF MEDISETTI SRINIVAS, AGED 21 YEARS, RESIDENT OF DOOR NO. 28-5-15,16, ANISETTE VARI SAVARAM, RAMACHANDRAPURAM TOWN AND MANDAL, & JCJJC limits

Please take notice that the above-named PETITIONER has filed and above I.A. Final decree Petition for reliefs mentioned therein., against you and that the same is stands posted to **29-10-2024** for your appearance. On that you have to appear in person or through an Advocate **at 10-30 A.M.** before the Court referred above. Otherwise, the above case will be decided exparte.

(BY ORDER OF THE COURT).
TANTRAVAHI SUBBA RAO, BSCBL
R.V.G.SUBBA RAO, BSCBL (Mani Babu),
ADVOCATES FOR PLAINTIFF,
RAMACHANDRAPURAM.
DT.08-10-2024 EG DIST

'పేరాబత్తుల విజయానికి కృషి చేయాలి : మంత్రి సుభాష్

ప్రజాశక్తి - రామచంద్రపురం

ఎంఎల్‌సి ఎన్నికల్లో ఎన్‌డిఎ కూటమి అభ్యర్థిగా పేరాబత్తుల రాజశేఖర్ విజయానికి పట్టభద్రులు కృషి చేయాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. ఆయన శుక్రవారం పట్టణంలో ఏర్పాటు చేసిన ఎన్‌డిఎ విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న ప్రసంగించారు. ఎన్నికల్లో గత వైసిపి ప్రభుత్వాన్ని ఓడించింది నిరుద్యోగులు, ఉపాధ్యా యులేనని అన్నారు. పట్టభద్రులైన నిరుద్యోగులు పట్టాలు చేత పట్టుకుని ఉద్యోగాలు లేక అలమటించారని ఉపాధ్యాయులు మొదటగా వైసిపి ప్రభుత్వంపై వ్యతిరేక శంఖం పూరించారని వ్యాఖ్యానించారు. చంద్రబాబు సిఎం అయిన వెంటనే ఉపాధ్యాయుల పోస్టులకు మొదటి సంతకం చేశారని, పెంచిన పింఛన్ల సొమ్మును వెంటనే క్రమం తప్పకుండా అందజేస్తు న్నారని ఆయన వివరించారు. దీంతో పాటుగా మరో వారం రోజుల్లో ఉచిత గ్యాస్ సిలిండర్లు కూడా అందజేస్తారని మంత్రి తెలిపారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ ఇంచార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్, టిడిపి నాయకులు రామారావు, అక్కల యశ్వంత్ రాయ్, డాక్టర్ ఎం రాంబాబు, మాజీ జెడ్‌పిటిసి సభ్యుడు చింతపల్లి వీరభద్రరావు, సీనియర్ పార్టీ నాయకులు గరికిపాటి సూర్యనారాయణ, వర్తకసంఘం నాయకులు కంచుమర్తి బాబురావు, చందమామ వాసు, వాసంశెట్టి సత్యం తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రి సుభాష్

మహారాజశ్రీ 1వ అదనపు జిల్లా కోర్టు (MACT), తూర్పుగోదావరి జిల్లా
I.A. No. 340/2024
I.A. No. 341/2024
I.A. No. 342/2024 in
M.V.O.P. No. 658/2022

Between:
Arella Maharshi and another ...Petitioners
AND
B.Venkateswara Rao and Others ...Respondents/ Proposed Parties

4. Tallapragada Srija Manaswini, D/o. Janakiramayya (died), R/o. D.No. 86-1-4/1, J.N.Road, Rajahmundry-3.
5. Tallapragada Sriya Yasaswini, D/o. Janakiramayya (died), R/o. D.No. 86-1-4/1, J.N.Road, Rajahmundry-3.

...Respondents No. 4 & 5/ Proposed Parties

పై నంబరు MVOP లో ఉన్న 3 I.A. లలో 4 మరియు 5వ రెస్పాండెంట్లు/ ప్రపోజ్డ్ పార్టీస్ అయిన మీరిరువురుకు కోర్టు ద్వారా సమన్లు ఎన్నిసార్లు పంపినను ఉద్దేశ్యపూర్వకముగా తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు. కాబట్టి పై నంబరు 3 I.A. లలో శ్రీ కోర్టు వారు పేపరు పబ్లికేషన్ ద్వారా సమన్లు అమలు నిమిత్తం వాయిదా వేసియున్నారు. **ది. 28-10-2024 సం॥రం తేదీ ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయి ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవలెను. లేనియెడల మీకు పరోక్షముగా తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
తాడిచర్ల శ్రీనివాసరావు
పిటీషనర్లు తరపు న్యాయవాది
రాజమహేంద్రవరం రాజమహేంద్రవరం
ది.24-10-24 సెల్: 9652011520

ఆర్ఒ ప్లాంట్‌కు రూ.రెండు లక్షల విరాళం

ప్రజాశక్తి -దేవరపల్లి

ప్రజల తాగునీటి అవసరం కోసం ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటుకు యర్నగూడెం గ్రామ మాజీ సర్పంచ్ పోతుల బాబూరావు తన కుమారుడు శ్రీకాంత్ పేరిట రూ.రెండు లక్షలు ఇచ్చేందుకు ముందుకు వచ్చారనిసర్పంచ్ బొంతా భరత్ బాబు తెలిపారు. త్వరలోనే ఆచంట రంగారావు బస్‌స్టాండ్ సమీపంలో ప్లాంట్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. బాబూరావు గతంలో ఏలూరు వైపు వెళ్లే విద్యార్థులు, ప్రయాణికుల సౌకర్యార్థం రూ.11 లక్షలు విరాళం అందించారని తెలిపారు.

పశుగణనను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి - కాకినాడ

జిల్లాలో అక్టోబర్ 25 నుంచి వచ్చే ఏడాది ఫిబ్రవరి 28 వరకూ 21వ అఖిల భారత పశుగణన ప్రక్రియ జరుగుతుందని, ఈ ప్రక్రియను విజయవంతం చేయాలని కలెక్టర్ షాన్‌మోహన్ ఆదేశఇంచారు. శుక్రవారం పశు గణన ప్రక్రియను కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో పశుసంవర్ధక శాఖ జెడి ఎస్.సూర్యప్రకాశరావు, ఇతర అధికారులతో కలిసి కలెక్టర్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశుసంవర్ధక శాఖ సిబ్బంది జిల్లాలోని ప్రతి ఇంటికి వెళ్లి వివరాలను నమోదు చేస్తారన్నారు. పశుసంవర్ధక శాఖకు సంబంధించి వికసిత్ ఆంధ్ర ప్రణాళిక రూపకల్పనకు ఈ పశుగణన ప్రక్రియ ఉపయోగపడుతుందన్నారు. ఈ పశుగణన దేశమంతటా ప్రతీ ఐదేళ్లకోసారి జరుగుతుందన్నారు. గేదెలు, ఆవులు, గొర్రెలు, మేకలు, పందులు, గుర్రాలు, పోనీస్ గాడిదలు, మిథున్స్ యాక్స్, కంచర గాడిదలు, ఒంటెలు, ఏనుగులు, కుక్కలు, కుందేళ్లు, పక్షి జాతులైన కోళ్ళు, బాతులు, టర్కీ కోళ్లు, ఇతర పెంపుడు జంతువుల వివరాలు గణన చేస్తారన్నారు. ఇందుకు అవసరమైన సిబ్బందిని, సూపర్‌వైజర్లను నియమించి పూర్తిస్థాయిలో శిక్షణ ఇచ్చామని తెలిపారు.

ఒఎన్‌జిసిలో ఉపాధి కల్పించాలని వినతి

ప్రజాశక్తి - ఆలమూరు

ఒఎన్‌జిసిలో స్థానికులకు ఉపాధి కల్పించాలని కూటమి నాయకులు తహశీల్దార్‌కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. పెదపళ్ళ కూటమి నాయకులు మాట్లాడుతూ మండలంలోని పెదపళ్ళ పంట పొలాల్లో ఒఎన్‌జిసి ఎన్నో ఏళ్లుగా తన కార్యక్రమాలు నిర్వహిస్తూ రూ.కోట్లు విలువైన సహజవాయువును వెలికి తీసుకుని తరలించుకుంటుందన్నారు. అయితే పాత లీజునే కొనసాగిస్తూ ఉండడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోవడంతో పాటు, ఒఎన్‌జిసి కార్యకలాపాలతో గ్రామంలోని భూగర్భ జలాల నాణ్యత దెబ్బతిందన్నారు. స్థానిక గ్యాస్ కలెక్షన్ సెంటర్లో గానీ ఇతరత్రా ప్రదేశాల్లో గానీ స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం లేదని ఇతరత్రా పలు అంశాలను ప్రస్తావిస్తూ ఆవేదన వ్యక్తం చేశారు.

జేగురుపాడులో భారీ అన్నదానం

ప్రజాశక్తి-కడియం

జేగురుపాడులో విజయదుర్గాదేవి ఆలయం వద్ద దసరా ఉత్సవాల ముగింపు సందర్భంగా శనివారం ఆలయం వద్ద భారీఅన్నదానం నిర్వహించారు. గ్రామంతో పాటుగా పరిసర గ్రామాల నుంచి వేలసంఖ్యలో ప్రజలు ఈ అన్నదానంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు బుడ్డిగ గణపతి, గ్రామ పెద్దలు నాగిరెడ్డి రామకృష్ణ, పాతూరి రాజేష్, మరెడ్డి రమేష్, కర్రి చినబాబు, దుడే శివ, యన్నమని అబ్బు, హనుమంతు శ్రీను, వనమాలి బాలాజీ, పళ్ల దుర్గారావు, బుడ్డిగ గణపతి, ఆలయ కమిటీ సభ్యులుపాల్గొన్నారు.



అన్నదానంలో పాల్గొన్న ప్రజలు

CHANGE OF NAME

Our Client SERVESWARARAO REDDY Change his name **GODAVARI SERVESWARARAO** if any one objection in this process immediately inform the Below numbers within 7 days. Otherwise after 7 days no One can object in this matter.

N.BHASKARA RAO,
M.Com., B.L., Advocate
N.V.V.S.RAMACHANDRA RAO
M.A., LLB, Advocate
NIDADAVOLE
Cell: 95505 12541
9394054651

NOTICE
IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE :: RAMACHANDRAPURAM
E.A.NO. 51/2024 IN E.P.NO. 50/2012 IN O.S.NO. 3/2010

BETWEEN:
BIKKINA VEERA VENKATA SEETHA RAMAYYA, S/O. VEERANNA, AGE: 61 YRS, HINDU, CULTIVATION, CHODAVARAM, RAMACHANDRAPURAM MANDAL, RAMACHANDRAPURAM JCJC LIMITS ...Dhr

1. M.Srinivas (died) and others
2. MEDISETTI VIJAYA LAKSHMI, W/O. SRINIVAS, HINDU, AGE: 45 YRS, BUSINESS., DOOR NO. 28-5-15,16, ANISETTI VARI SAVARAM, RAMACHANDRAPURAM, & JCJC LIMITS.
3. MEDISETTI NARENDRA @ SUBBA RAO SON OF MEDISETTI SRINIVAS, AGED 25 YEARS, RESIDENT OF DOOR NO. 28-5-15,16, ANISET VARI SAVARAM, RAMACHANDRAPURAM TOWN AND MANDAL, & JCJC
4. MEDISETTI SUBHASHINI DAUGHTER OF MEDISETTI SRINIVAS, AGED 21 YEARS, RESIDENT OF DOOR NO. 28-5- 15,16, ANISETTE VARI SAVARAM, RAMACHANDRAPURAM TOWN AND MANDAL, & JCJJC limits ..JDrs

To.,
3. MEDISETTI NARENDRA @ SUBBA RAO SON OF MEDISETTI SRINIVAS, AGED 25 YEARS, RESIDENT OF DOOR NO. 28-5-15,16, ANISET VARI SAVARAM, RAMACHANDRAPURAM TOWN AND MANDAL, & JCJC.
4. MEDISETTI SUBHASHINI DAUGHTER OF MEDISETTI SRINIVAS, AGED 21 YEARS, RESIDENT OF DOOR NO. 28-5-15,16, ANISETTE VARI SAVARAM, RAMACHANDRAPURAM TOWN AND MANDAL, & JCJJC limits

Please take notice that the above-named Dhr has filed the above EP and EA for reliefs mentioned therein., against you and that the said EP stands posted to **29-10-2024** for your appearance. On that you have to appear in person or through an Advocate **at 10-30 A.M.** before the Court referred above. Otherwise, the above case will be decided exparte.

(BY ORDER OF THE COURT).
TANTRAVAHI SUBBA RAO, BSCBL
R.V.G.SUBBA RAO, BSCBL (Mani Babu),
ADVOCATES FOR PLAINTIFF,
RAMACHANDRAPURAM.
DT.08-10-2024 EG DIST